యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ఎడిటర్ : వై.కనకరాజు

CHRISTAVANAADU

PUBLISHED FROM VISAKHAPATNAM

Website christavanaadu.weebly.com

₹ : 5

TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Post Box No. : 2, Adarsh Nagar(Po), Visakhapatnam - 530 040.

సంపుటి : 12 సంచిక : 7 2017 నవంబర్ 16-30 పేజీలు : 8

christavanaadu@gmail.com christavanadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సత్యవాక్య పోరాటంలో... 12వ. సంవత్సరం.




కుమారులు స్వర్ణరాజ్ పాల్, ప్రభురాజ్ పాల్‌తో దంపతులు

## పెండ్లిరోజు శుభాకాంక్షలు

(నవంబర్ 16)

తెలంగాణ రాష్ట్రం సదాశివపేట ముఖ్య కేంద్రంగా సేవచేస్తున్న బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, సిస్టర్ శివలక్ష్మి దంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు - సేవకులు, బంధువులు మరియు కుటుంబీకులు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

యూట్యూబ్‌లో Holy Bible TV లో వీరి ప్రసంగాలు వీక్షించగలరు!




ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు. ★

పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని చదివారుగా. తండ్రియైన దేవుడు కనబడే కనబడని అనంత విశ్వానికి 'సర్వాధికారి'యనుట ఆస్తికులకు ఆమోదయోగ్యమే. మరి ఆ వాక్యమేమో ప్రభువైన యేసుక్రీస్తుని 'సర్వాధికారి'యైన దేవుడంటుంది. అంతేగాక ఆయన నిరంతరం స్తోత్రార్హుడనియు అంటుంది. వేటిపై యేసుక్రీస్తు 'సర్వాధికారి'? తెలుసుకుందాం! 2 లో



దేవుడొక్కడే పురుషుడు. మనమంతా స్త్రీలమే! ఆయన భర్త, మనమంతా ఆయనకు భార్యలమే!!

- డా.కందాడై రామానుజాచార్యులు



దేవుని చేయి మన మీదకొస్తే మన జీవితాలే మారిపోతాయి.

- బిషప్ ఎం.ఎ.పాల్ విశాఖపట్నం.



మనకు నచ్చింది ప్రతీది కరెక్టు కాదు.. నచ్చింది తప్పూకాదు

- రామ్ 'పండగచేస్కో' చిత్రంలో




TV ద్వారా వాక్యపరిచర్య

వాక్యాన్వేషణ

ప్రపంచమంత ఉన్న క్రైస్తవులను ఆదరించుచున్న ఏకైక TV ప్రోగ్రామ్

ప్రసంగరత్న, దైవదాసులు

రైట్. రెవ. డా॥ పోల్సపల్లి శామ్‌కుమార్ గారు

దైవదీవెన ఆడియో, వాక్యాన్వేషణ, వీడియో వర్తమానికులు.

ప్రతి రోజు

| | | | |
|---|---|---|---|
| ఆదివారం | ఉ॥ | 7.00 గం॥లకు | ప్రార్థన TV లో (VSP) |
| ఆదివారం | రా॥ | 7.00 గం॥లకు | ప్రేమసాక్షి TV లో |
| సోమవారం | రా॥ | 7.30 గం॥లకు | గాస్పల్ TV లో |
| మంగళవారం | ఉ॥ | 7.00 గం॥లకు | హెవెన్ TV లో |
| బుధవారం | ఉ॥ | 9.00 గం॥లకు | శుభవార్త TV లో |
| గురువారం | మ॥ | 12.00 గం॥లకు | ఆరాధన TV లో |
| శుక్రవారం | ఉ॥ | 9.00 గం॥లకు | ప్రార్థన TV లో (VZD) |
| శనివారం | ఉ॥ | 9.00 గం॥లకు | బర్‌జోనా TV లో |

వీక్షించండి... దైవ జ్ఞానం పొందండి

SAM KUMAR INTERNATIONAL MISSION

✆ 9666444222 www.aptu.org.in

Living Word Theological College

Admissions are in progress

Contact for more information and for prospectus at office :

# 101, YMCA Complex, S.D. Road Sec'bad - 3. T.S.

040-27804433



Director : Dr.Dhana Raju Kota


తొమ్మిదిలో ప్రవేశించినా.. తొలి జ్ఞాపకార్థ కూటమిలా సాగిన

### ఆశీర్వాద కూటమి! ఇది ఆయనకేచెల్లింది!!

5లో



రెవ.బిజెవి ప్రసాద్

ఫ్లాష్.. ఫ్లాష్ ! 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు (విశాఖ) తండ్రిగారైన మామిడి పైడయ్య తొలి జ్ఞాపకార్థ కూటమి మినిస్ట్రీస్ క్యాంపస్‌లో జరిగింది. (పూర్తి వివరాలు డిసెంబర్ 'క్రైస్తవనాడు'లో)



## జీవపు మాటలు

టి.వి.కార్యక్రమం



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

ఆరాధన చానల్లో
ప్రతిరోజు
మ॥ 2గం॥లకు

రక్షణ చానల్లో
ప్రతిరోజు
ఉ॥6గం॥లకు

ప్రేమసాక్షి చానల్లో
ప్రతిరోజు
రాత్రి 8గం॥లకు

కల్వరి చానల్లో
ప్రతిరోజు ఉ॥5-30ని॥లకు మరియు ఉ॥10గం॥లకు

శుభవార్త చానల్లో
ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ॥8గం॥లకు.
ప్రతి శుక్రవారం మ॥2-30 ని॥లకు
ప్రతి శనివారం మ॥12గం॥లకు

విశాఖపట్నం

### ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ వార్షికోత్సవ వేడుకలు 6లో

విజయనగరం

### 140 ఏండ్ల చరిత్ర కలిగిన సిమ్స్ సంఘ వార్షికోత్సవం! 2లో

విజయనగరం ఎస్ఎంబి చర్చ్‌లో

## కానుకల పండుగ.. బాప్తిస్మాలు.. ఆరాధన







విజయనగరం : స్థానిక ఎస్ఎంబి చర్చ్‌లో కానుకల పండుగ జరిగిన తర్వాత బాప్తిస్మ కార్యక్రమం జరిగింది. రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ బాప్తిస్మాలిచ్చారు. తద నంతరం సంఘంలో ఆరాధన జరిపారు. కానుకలివ్వడంలో గల శ్రేష్ఠతను గురించి హెచ్చరిస్తూ రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ వివరించారు. సెక్రటరి 'సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్ కార్యక్రమాన్ని ఆద్యంతం పర్యవేక్షించారు, బాప్తిస్మాలిస్తున్నప్పుడు ఆదరణకరంగా పాడుతూనే ఉన్నారు.






సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబిలిస్ట్)

# పక్షపాతం

## దేవునికి పక్షపాతము లేదు ★

లోకంలో ప్రతి నిత్యం ఎదో ఓ రూపేణా లేక ఎవరో ఒకరి నోటంట 'పక్షపాతం' అన్నది కన్పడుతుంది.. విన్పడుతుంది! అందుక్కారణాలు అనేకం. వాటిని వివరించినా, విశ్లేషించినా తగువులాటే. అందువల్ల ఆయా విషయాల జోలికెళ్లట్లే! మన జీవనంలో మనమూ పక్షపాతం చూపిన సందర్భాలు లేవనలేము. ఆధ్యాత్మికంగా బోధలు చేసే వారుగాని, వారికి వీరభక్తులుగా చలామణి అయ్యేవారు గాని 'పక్షపాతం' అన్న పదానికి దూరంగానే ఉండాలి. ఎందుకంటే 'దేవుడు పక్షపాతి కాదు' కాబట్టి. మరి పక్షపాతి కాని దేవుని గురించి బోధించిన వారైనా, వారిని వెంబడించిన వారైనా 'పక్షపాతం' చూపెడితే వారినేమనాలి? వారి భోధనలు, క్రియలు ఏంగావాలి? అసలు అలాంటి వారు ఆధ్యాత్మికుల మని చెప్పుకోవచ్చా? ఆలోచించాలి! స్వనీతి జూపబూనేవారందరూ పక్షపాతానికి లోనైన వారేనన్నది సత్యదూరంగాదు. 'పక్షపాతం' ఏకోశానా లేని దేవుని తెలిపేవారు కచ్చితంగా ఆలాగే జీవించాలి. అట్టివారి బోధనలే సమాజాన్ని మేల్కొల్పగలవు.. ఉద్ధరించగలవు. తద్విరుద్ధంగా ఎవరున్నా వారు చెప్పే, చేసే, చూపే ప్రతిదాంట్లో పక్షపాతం కానరాకమానదు! ఏమంటారు? 'పక్షపాతం' లేకుండా మనం జీవించాలంటే దేవుని జ్ఞానము (పై నుండి వచ్చు జ్ఞానము) కలిగి ఉండాలి. ఆ జ్ఞానము 'పక్షపాతమైనను, వేషధారణయైనను లేనిదియునై యున్నదని' పరిశుద్ధ గ్రంథం భరోసానిస్తుంది.

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| Current A/C : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి ★

దేవుడు నరులను పుట్టించడంలో ఎంతో ప్రణాళిక ఉందని పై లేఖనం ద్వారా మనం గ్రహించాలి. దావీదును దేవుడు కలుగజేసిన విధము చూడగా మొదట ఆయనకు భయం కలిగిందని చెప్తున్నారు. భయపడాల్సిన అవసరత ఎందుకు వచ్చింది? దావీదు వ్రాసిన ఈ మాట అపట్లో చాలా మందికి అర్థం కాకపోయుండొచ్చు? టెక్నాలజీ పరంగా అంత అభివృద్ధి లేని కాలంలో దేవుడు దావీదు ద్వారా ఈ మాటలను వ్రాయించారు. నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీ పరంగా మనమెంతో ముందంజలో ఉన్నామని భావిస్తుంటాం. అప్పట్లో వ్రాయించిన ఆ మాట మనకు అర్థమయ్యే విధంగా ఇప్పటి టెక్నాలజీ కొంత దోహదపడుతుంది. దేవుని వారసులంగా దైవజ్ఞానాన్ని ఎరిగేందుకు ఎప్పటికప్పుడు దేవుడే మనుష్యులకు జ్ఞానాన్ని ఇస్తుంటారు. ఈ విషయం పరిశుద్ధ గ్రంథాన్నిబట్టి మనం నమ్ముతున్నాం.

**మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన 'ఎవనిని' గద్దింపక 'అందరికిని' ధారాళముగా దయచేయువాడు. ★**

పై లేఖనాన్ని బట్టి మనుష్యుల్లో ఎవరైనా సరే తరతమ బేధంలేకుండా దేవుని యొద్దనుండి జ్ఞానాన్ని పొందగలరని గ్రహించాలి. ఆ జ్ఞానం ద్వారానే ఎటువంటి టెక్నాలజీయైనా పుట్టుకొస్తుందని నమ్మాలి. నూతనంగా ఏదైనా ఆవిష్కరణ చేసినవారు దేవుని నమ్మినవారే. ఆ టెక్నాలజీని నిరంతరం అభివృద్ధి పరుస్తున్న అనేకమంది శాస్త్రవేత్తల్లో ఎక్కువ శాతం వారు దేవుని నమ్మినవారే. ప్రతి మనిషి కూడా ఈలోకంలో జన్మించేది దేవుని ఔనత్యాన్ని బయలుపర్చడానికే. గాని అనేకమంది తమకున్న స్వాతంత్ర్యత వల్ల తప్పు త్రోవలో వెళ్తూ నశించిపోవుట చూస్తున్నాం. దేవుడు నరుని స్వతంత్రునిగానే చేసారు. ఒక మరమనిషిలా చేయలేదు. దేవుడిచ్చిన స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసుకొనుట తగదు సుమా! మన జన్మను గురించి ఆలోచిస్తే.. మనిషి తల్లి గర్భంలో రూపింపబడే విధానం నేడు టి.వి.లో గ్రాఫిక్స్ ద్వారా చూడగల్గుతున్నాం. తండ్రి నుండి తల్లిలోకి విడుదలయ్యే కొన్ని కోట్ల కణాలలో (ఇప్పటికీ లెక్క సంపూర్తిగా తెలియదు) నుండి కేవలం ఒకటి మాత్రమే తల్లి అండంతో ఫలదీకరణం చెందుతుందని చెప్తున్నారు. మిగిలిన అన్ని కణాలు నేలరాలిపోతాయి! ఆ ఒక్క కణం కూడా మిగిలిన వాటితో ఎంతో పోటీపడుతూ ముందుకు దూసుకొనిపోయి తల్లి గర్భంలో చేరుతుంది. ఏదైతే ముందు తల్లి అండంలోకి వెలుతుందో ఆ కణమే ఒక నీవు, ఒక నేను. తల్లి అండంలో ప్రవేశించే కణాలకంటే నేలరాలిపోయే కణాలే ఎక్కువని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దావీదుకి భయము ఆశ్చర్యము ఎందుకు పుట్టాయో ఈ వివరణ బట్టి కొంత అర్థం చేసుకోగలం. అన్ని కోట్ల కణాల్లో మనమనే కణమునే ఎందుకు దేవుడు తల్లి అండంలోకి ప్రవేశపెట్టారు? ఆలోచిస్తుంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. అదే దేవుని ప్రణాళిక. ఎవరు ఏ కాలంలో రావాలో ఆ కాలంలోనే వారిని దేవుడు పంపుతాడు. ఎందుకంటే ఆయన మాత్రమే భవిష్యత్తు ఎరిగిన దేవుడు. మనిషి దేవుని అవసరం నిమిత్తం కలిగాడని గ్రహించాలి. ఆ అవసరతేంటో గుర్తించాలి. దేవుని ప్రణాళిక లేకపోతే ఏ పని జరగదని పరిశుద్ధ గ్రంథం చదివిన అనేకులకు ఎరుకే.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?!:**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసు మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులను 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'కి అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

10



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

క్రీస్తు అను మాటకు అర్థము ఏమి? అపొస్తుల కార్యములు 3:22,23లో మోషే వంటి ప్రవక్తను దేవుడు లేపును అని వ్రాయబడియుండగా ఆ మోషే వంటి ప్రవక్త ఎవరైఉంటారో అను దానిని పరిశుద్ధ గ్రంథమునందలి వాక్యపు రుజువులతో వ్రాయుము?

మెస్సియా అను ఇంగ్లీష్ పదము మసీహ అను పదము నుండి వచ్చినది. గ్రీకు భాషలో ఈ పదమును క్రిస్టోస్ అంటారు. ఇంగ్లీస్ భాషలో ఈ పదము క్రైస్ట్ అంటారు. మరియు తెలుగు భాషలో ఈ పదము క్రీస్తు అని చెప్పబడుచున్నది. ఈ పదము యొక్క అర్థము అభిషిక్తుడు, అనగా దేవునిచే అభిషేకించబడినవాడు. లేఖనములందలి ప్రవచనములలో లోకమునకు పంపబడు యేసుక్రీస్తు గొప్ప ప్రవక్తగాను, ఆయన నిరంతరము రాజులకు రాజుగాను ప్రధాన యాజకుడుగాను ఉండును అను యేసుక్రీస్తు గురించి పరిశుద్ధ గ్రంథములలో అనేకములు కలవు. ఇట్టి ప్రవచనములలో ఒకటి దేవుడు మోషే ద్వారా ద్వితీయోపదేశ కాండము 18:15-19లో వ్రాయించాడు.

అదేమనగా మెస్సీయా అనగా యేసుక్రీస్తు మోషే వంటి ప్రవక్తగా ఉంటాడు. మరియు ఆయన ఇశ్రాయేలు సహోదరులలోని అనగా ఇశ్రాయేలు 13 గోత్రములలోని ఒక గోత్రములో జన్మిస్తాడు.

అపొ.కా.3:22,23లో పేతురు కూడి వచ్చిన ఇశ్రాయేలు ప్రజలందరికి యేసుక్రీస్తు మెస్సియా అని వివరించాడు ద్వితీయోపదేశకాండము 18:15-19లో ప్రవచించబడిన మోషే వంటి ప్రవక్త అయిన యేసుక్రీస్తే అని వారందరికీ ప్రకటించుచున్నాడు. దేవుడు మోషేతో చెప్పినట్లుగానే యేసుక్రీస్తు మోషే గోత్రము (అనగా లేవి గోత్రము) కాకుండా సహోదరులలో నుండి అనగా యూదా గోత్రములో యేసుక్రీస్తు జన్మించాడు. మరియు యేసుక్రీస్తు మోషేవంటి ప్రవక్త అని దిగువ వచనములలో నేర్చుకోగలము.

అపొ.కా.3:22,23లో మరియు ద్వితీయోపదేశ కాండము 18:15-19లో వ్రాయబడినట్లు మోషేవంటి ప్రవక్త యేసుక్రీస్తు అని దిగువ వచనములు రుజువు పరచగలవు.

| | |
|---|---|
| ఇశ్రాయేలు ప్రజలలో జన్మించు ప్రతి మగ శిశువును చంపమని ఫరో రాజు ఆజ్ఞ జారీ చేసాడు (నిర్గమ 1:22) అట్లు మోషే చావవలసి యుండెను కానీ అతని ప్రాణమును దేవుడు కాపాడినాడు (నిర్గమ 2:5-10). | యేసుక్రీస్తు కూడా బెత్లెహేములో జన్మించి యుండగా రాజైన హేరోదు అతనిని చంపదలచెను కానీ యేసును దేవుడు కాపాడినాడు (మత్తయి 4:2). |
| మోషే, రాజైన ఫరో మరియు అతని యొద్ద యున్నట్టి శకున గాండ్రు, మంత్ర గాండ్రచే అనేక శోధనలు ఎదుర్కొన్నాడు (నిర్గమ 7:11) | యేసుక్రీస్తు కూడా అపవాదిచే శోదించబడ్డాడు (మత్తయి 4:12) |
| మోషే, 40 దినములు ఉపవాసించాడు (నిర్గమ 24:28) | యేసుక్రీస్తు కూడా 40 దినములు ఉపవాసించాడు (మత్తయి 4:12) |
| మోషే సముద్రమును నియంత్రించాడు (నిర్గమ 14:21) | యేసుక్రీస్తు కూడా సముద్రమును గద్దించి నిమ్మలపరిచాడు (మత్తయి 8:16) |
| దేవుడు మోషే ద్వారా అనేక ప్రజలకు ఆహారము (మన్నా) దయచేసాడు (నిర్గమ 14:21) | యేసుక్రీస్తు కూడా తన్ను వెంబడించు వేలాది ప్రజలకు ఆహారము దయచేసాడు (మత్తయి 14:20,21) |
| మోషే సీనాయి కొండ దిగుచుండగా అతని ముఖచర్మము ప్రకాశించెను (నిర్గమ 34:29,30) | రూపాంతరము కొండపై యేసుక్రీస్తు ముఖము సూర్యునివలె ప్రకాశించెను (మత్తయి 17:1) |
| షురూ అరణ్యములో నీళ్లు దొరకనందున మరియు నీళ్లు చేదైనందున, ఆ నీళు త్రాగలేక ఇశ్రాయేలులు మోషే మీద సణుగుకొనిరి (నిర్గ 15:22-24) | పరిసయ్యులు, శాస్త్రులు వారు యేసు శిష్యులు చేతులు కడుగ భోజనము చేయుట చూచి సణిగిరి (మార్కు 7:2) |
| సొంత ప్రజలు, మిర్యాము, అహరోనులు మోషేకు విరోధముగా మాటలాడిరి (సంఖ్యాకాండము 12:1) | యేసు సహోదరులు ఆయనయందు విశ్వాసముంచలేదు(యోహాను 7:5) |
| మోషే దేవునితో ముఖాముఖిగా మాటలాడువాడు (ద్వితీ.కాం.18:18) | యేసుక్రీస్తు దేవునితో ముఖాముఖిగా మాటలాడువాడు |
| దేవుడు మోషేకు 70 మంది పెద్దలను సహాయకర్తలుగా ఇచ్చాడు (సంఖ్యాకాండము 11:16,17) | యేసుక్రీస్తు 12 మంది అపొస్తలులు మాత్రమే కాకుండా 70 మంది ఇతరులను కూడా తన శిష్యులను నియమించాడు (లూకా 10:1) |
| దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలు ప్రజలు పస్కాపండుగను ఒక జ్ఞాపకార్థ చిహ్నంగా తరతరములు ఆచరించామన్నారు (నిర్గమ 12:14) | యేసుక్రీస్తు ప్రభువు ప్రభు బల్ల సంస్కారమును ఒక జ్ఞాపకార్థ చిహ్నంగా ఆచరించామన్నారు (లూకా 22:19) |
| మోషే తన మరణము తరువాత రూపాంతరపు కొండపై తిరిగి కనపడెను (మత్తయి 17:13) | యేసుక్రీస్తు తన మరణము తదనంతరము పునరుత్థానము పొందుకొని తన శిష్యులకు 40 దినముల తన ప్రత్యేక్షత దయచేసాడు (అపొ.కా.1:1-3) |
| ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేసుకొని విగ్రహారాధన చేయగా వారి పక్షమున మధ్యవర్తిగా దేవుని ప్రార్థించారు (నిర్గమ 32:32) | యేసుక్రీస్తు కూడా మన తండ్రియైన దేవునికి విజ్ఞాపన ప్రార్థన చేసాడు (యోహాను 17:9) |
| మోషే మిక్కిలి సాత్వికుడు (సంఖ్యాకాండము 12:13) | యేసుక్రీస్తు సిలువ మరణము పొందునంతగా విధేయత చూపియున్నాడు (ఫిలిప్పి 2:9) |
| మోషే ఇశ్రాయేలు ప్రజలను కానాను దేశమునకు నడిపించుటకు దేవుడు ఎన్నుకున్నాడు. కానీ, ఆయన ప్రవేశింపలేకపోయెను | యేసుక్రీస్తు పరలోకమునకు వాగ్దానము చేసి మనకంటే ముందుగా ఆయన అచ్చట ప్రవేశించి మనలను కూడా నడిపించుచున్నాడు |

**పైన వివరించబడినట్లుగా (అపొ.కా.3:22,23) మరియు ద్వితీయోపదేశ కాండము 18:15-19లో మోషేవంటి ప్రవక్త అని వ్రాయబడియుండగా ఆయన యేసుక్రీస్తు అయి ఉన్నాడు అని మనము నిశ్చయముగా చెప్పగలము**

**విశాఖపట్నం**

## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ వార్షికోత్సవ వేడుకలు

స్థానిక కంచరపాలెంలోగల ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ స్థాపించబడి 69 ఏండ్లు గడిచాయి. నూతన నిర్మాణంగావించబడిన తర్వాత జరుగుతున్న మూడో వార్షికోత్సవ వేడుకలకు అందర్నీ ఆహ్వానిస్తున్నారు సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు ప్రెసిడెంట్ హెరాల్డ్ విలియమ్స్ తదితర సంఘ పెద్దలు. ఈనెల 24 నుంచి 26 తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయని వారు తెలిపారు.

ఈమధ్య కాలంలో సంఘంలో జరిగిన పరిణామాలవల్ల ఈ వేడుకలు జరగవేమోనని కొందరు భావిస్తున్నారని తెలుస్తోంది. సంఘంలోనున్న విశ్వాసుల్లో కొందరు వేరే చోట ఆదివారంనాడు ప్రత్యేక ఆరాధనసూ జరిపారు. విషయం కోర్టు వరకూ వెళ్లిందనీ వింటున్నాం. ఎవరెన్ని విధాలుగా ఆటంకపరచాలనుకున్నా దేవుని కార్యాలు ఆగవని, ఆయనే జరిపించుకుంటారన్నదానికి ఇప్పుడు జరగబోయే కార్యక్రమాలే రుజువని సంఘ విశ్వాసుల్లో అనేకుల మధ్య సాగుతున్న చర్చ బహిరంగ రహస్యమే! అలాంటి విశ్వాసులు, పెద్దల్లో కొందరు సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు ధృడ సంకల్పాన్ని బట్టే నూతన నిర్మాణం సంపూర్తియై మూడేండ్ల క్రితం ప్రారంభానికి నోచుకుందనీ చెబుతున్నారు.

ఎవరెన్ని ఆటంకాలు కల్పింపజూసినా.. ఎన్ని రకాల విపత్కర పరిణామాలు ఏర్పరచజూసినా.. తుదకు ఆదివారంనాడు జరిగే ఆరాధననే చీల్చినా.. సంఘ కార్యక్రమాలు యథావిధిగా జరిగేట్లు చేసిన దేవునికి స్తోత్రాలు చెబుతున్నారు వారు. దీనంతటికీ కారణం కేవలం మా సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు అయ్యగారేనని సంఘస్తులు సాక్ష్యమిస్తున్నారు. ఆయనే లేకుంటే ఈ సంఘం ఇంతటి బృహత్తర నిర్మాణానికి నోచుకుని ఉండేది కాదని మేం చెప్పగలం అంటున్నారా విశ్వాసులు. ఏదేమైనా సంఘాన్ని ప్రేమిస్తూ, శ్రమలను అధిగమిస్తూ, ప్రతి కార్యక్రమాన్ని యథావిధిగా జరిగిస్తూ ముమ్ముందుకు తీసుకెళ్తున్న మా సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు గార్ని మేమెన్నటికీ మరువలేం.. వారి కోసం ప్రార్థించకుండా ఉండలేం అంటున్నారు. కార్యక్రమాలు జరిగే విధానాన్ని చూడాల్సిందే గాని నోటితో చెప్పలేం అన్న భరోసాను సంఘ విశ్వాసులు కలిగుండుట ఎన్నదగిందని ఈ సంగతులు విన్న విశాఖ క్రైస్తవ నాయకులు, సేవకులు ఇతర సంఘాల విశ్వాసులు భావిస్తున్నారని తెలుస్తోంది.

### టిప్ :

❑ స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పనిచేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మతత్త్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.

# చెడు ఆలోచనలు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

మనిషి హృదయములో నుండి చెడు ఆలోచనలు, తలంపులు బయలుదేరి మనిషిని అపవిత్రపరుస్తాయి. క్రీస్తు రక్తములో కడుగబడిన విశ్వాసులు చెడు ఆలోచనలు జయించాలి. ప్రతి ఆలోచన ఒక విత్తనము వంటిది. చెడు ఆలోచన నీ హృదయములోకి రాగానే దానిని ప్రభువు నామములో బంధించాలి; హృదయములో నాటుకొని మొలకెత్తి ఎదిగిపోయి వటవృక్షమై నీ స్వభావమును వ్యక్తిత్వమును మార్చివేస్తుంది. నీవు పాపమునకు ఈడ్వబడి దేవునికి దూరమై విశ్వాసభ్రష్టుడవై పోతావు. హృదయము నిండిన దానిని బట్టియే నీ మాటలు, ఆలోచనలు, క్రియలు ఉంటాయి. కాబట్టి నీ హృదయము దేవుని వాక్యముతో, పరిశుద్ధాత్మతో నింపబడితే హృదయములో నుండి చెడు ఆలోచనలు రావు గాని సద్విషయములు, దేవుని గూర్చిన తలంపులు, దేవుని మాటలే వస్తాయి. నీ ఆత్మీయ జీవితమును పాడుచేసే చెడు ఆలోచనలను వేర్లతో సహ పెరికి పారవేయాలి.

ఇస్కరియోతు యూదా ప్రభువు శిష్యుడుగా పిలువబడ్డాడు. అపవాది అతని హృదయములో ప్రవేశించి చెడు ఆలోచన పుట్టించాడు. యూదా ఆ చెడు ఆలోచన తొలగించుకోనందున అది అతనిని భయంకరమైన పాపమునకు ప్రేరేపించింది. పాపము మరణమునకు దారితీసింది.

**'వారు భోజనముచేయుచుండగా ఆయనను అప్పగింపవలెనని సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదా హృదయములో అపవాది ఇంతకుముందు ఆలోచన పుట్టించియుండెను.'** – యోహాను 13:2

నరుని హృదయములో అనేకమైన ఆలోచనలు పుడతాయి. పుట్టేవన్ని కూడ పెరుగుతాయి. చెడు ఆలోచనలను పెంచి, పోషించకుండ వాటిని మొదట్లోనే పెరికి వేయాలి. యూదా హృదయములో ప్రభువును అప్పగించాలని దురాలోచన పుట్టింది. 30 వెండి నాణెముల కొరకు ప్రభువును అప్పగించి విశ్వాస భ్రష్టుడైపోయాడు. ఉన్నతమైన దేవుని ఏర్పాటునుండి పడిపోయాడు. ఆత్మహత్య చేసికొని ఉరికొయ్యపై నుండి పడి ప్రేగులు బయటకు వచ్చి చనిపోయాడు.

**'అతడు తలక్రిందుగాపడి నడిమికి బద్దలైనందున అతని పేగులన్నియు బయటకి వచ్చెను.'**

– అపో.కా. 1:18

యూదా హృదయములో పుట్టిన చెడు ఆలోచనను తొలగించుకొనకుండ దానిని అనుసరించినందున అది అతని భయంకరమైన చావుకు కారణమైంది. అందుకే చెడు ఆలోచనలు నీ హృదయంలో ప్రవేశించకుండ నీవు దేవుని సన్నిధిలో ప్రార్థించాలి. వ్యభిచార తలంపులు, దురాలోచనలు, పరుల సొమ్ము ఆశించడము, దొంగతనములు, ఇతరులను దోచుకోవడము, హత్యలు, ఈర్ష్య, అసూయ, ద్వేషము, పగతీర్చుకోవడము ఇతరులకు కీడు కల్పించాలనే అనేకమైన చెడు తలంపులు హృదయములో ప్రవేశించినప్పుడు వెంటనే యేసురక్త ప్రోక్షణ క్రిందికి రావాలి. ప్రతి చెడు ఆలోచనను క్రీస్తు రక్తము ద్వారా చెరపట్టి బంధించాలి. ప్రతి పాపమునకు పరిహారము యేసురక్తమే. యేసు రక్తమే ప్రతి విధమైన దుర్నీతి నుండి నిన్ను పవిత్రపరుస్తుంది.

**'మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను. ఏలయనగా మేకలయొక్కయు ఎడ్లయొక్కయు రక్తమును మైలపడిన వారిమీద అవుదూడ బూడిదె చల్లుటయు శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచినయెడల, నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.'** – హెబ్రీ 9:12-14.

పాత నిబంధన కాలములో పాపము చేస్తే, గొఱ్ఱెలు, మేకలు, కోడెలు బలిగా అర్పించి ఆ రక్తము ద్వారా పాప విమోచన పొందేవారు. క్రొత్త నిబంధనలో పవిత్రుడు, పరిశుద్ధుడు, నిర్దోషి, నిష్కల్మషుడు అయిన యేసుక్రీస్తు సర్వమానవాళి యొక్క పాపముల కొరకు ఆయన రక్తమును పాపవిమోచన క్రయధనముగా అర్పించాడు. క్రీస్తుయొక్క రక్తము నిర్జీవక్రియలను విడిచిపెట్టడానికి మనస్సాక్షిని శుద్ధి చేస్తుంది. నీ హృదయములో చెడు ఆలోచనలు వస్తే వెంటనే క్రీస్తు రక్తముద్వారా కడుగబడి మనస్సాక్షిని శుద్ధి చేసుకోవాలి.

చెడు ఆలోచనలు అలాగే నీ హృదయములో ఉండనిస్తే అవి క్రియలుగా మారిపోతాయి. పక్షులు అప్పుడప్పుడు నీ తలపై నుండి ఎగిరిపోతుంటాయి. ఆ పక్షులను ఎగిరిపోనివ్వకుండ నీ తలపై గూడుకట్టుకొని గ్రుడ్లు పెట్టేవరకు వాటిని అనుమతించకుండ పారద్రోలాలి అని ఓ భక్తుడు అంటాడు. అలాగే చెడు ఆలోచనలు నీ హృదయములో ప్రవేశించి క్రియలుగా మారకముందే వాటిని చెరపట్టి బంధించాలి. క్రీస్తు రక్తముద్వారా కడగబడి పరిశుద్ధపరచబడాలి.

**'నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును. నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు.'** – కీర్తన 139:2

**'దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీకాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము. నిత్యమార్గమున నన్ను నడిపింపుము.'** – కీర్తన 139:23,24

దావీదు భక్తుడు – నా హృదయమును పరిశోధించి నా ఆలోచనలు తెలిసికొనుమని ప్రార్థిస్తున్నాడు. నాలో తలంపు పుట్టకమునుపే నీకు తెలుసు; నీకాయాసకరమైన మార్గము నాలో నుండి తొలగించి నిత్యమార్గములో నన్ను నడిపించుమని ప్రార్థించాడు. అలాగే మనము కూడ మన హృదయంలోనుండి చెడు తలంపులు తొలగించుమని పశ్చాత్తాప హృదయంతో ప్రార్థించాలి. దేవుడు తప్పక సహాయం చేస్తాడు.

దేవునితో సహవాసము కలిగియుండటానికి మానవుని సృజించాడు. కాని ఆ మానవుడు చెడు తలంపులతో నిండియుండుట చూచి దేవుడు తన హృదయములో నొచ్చుకున్నాడు. మానవులను ఎందుకు సృష్టించానని సంతాపపడ్డాడు.

**'నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.'**

– ఆదికాం. 6:5

దేవుడు నోవహుకు ఓడ సిద్ధము చేయుమని సెలవిచ్చినప్పుడు ఓడ వెలుపల లోపల కీలు పూయుమని ఆదేశించాడు. బయట నీరు ఓడలోకి ప్రవేశించకుండ కీలు పూయమన్నాడు. అలాగే ఈ పాప ప్రపంచములో పాపము నీ హృదయములోనికి ప్రవేశించకుండ దేవుని వాక్యము, ప్రార్థన అనే కీలును నీ హృదయమునకు పూయాలి. యేసు రక్తము నీ మనస్సాక్షిని శుద్ధి చేస్తుంది. అప్పుడు చెడు ఆలోచనలకు నీ హృదయంలో చోటు ఉండదు.

మనుష్యుడు స్వాభావికంగానే చెడు ఆలోచనలు కలిగినవాడు. పాపములోనే నా తల్లి నన్ను గర్భము ధరించిందని దావీదు భక్తుడంటాడు. మీ హృదయంలోనుండి వచ్చే చెడు ఆలోచనలు నిన్ను అపవిత్రపరుస్తాయి.

**'దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధసాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును.'** – మత్తయి 15:19

**యేసు ప్రభువు కొండమీద ప్రసంగములో 'హృదయశుద్ధిగలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరు'** అని చెప్పాడు. హృదయశుద్ధి లేకుంటే నీవు చేసే ప్రతి పని విఫలమైపోతుంది. చిత్తశుద్ధితో ఏ పని చేసినా విజయము పొందుతావు. నీ హృదయపు ఆలోచనలు పవిత్రంగా ఉంటే నీ మార్గములు కూడా సరాళమైపోతాయి. యథార్థవంతుల త్రోవ రాజమార్గము. నీ హృదయపు ఆలోచనలు సరిగా లేకుంటే నీ ప్రార్థనలు దేవుడంగీకరించడు. అందుకే నీ హృదయంలోని అపవిత్రత అంతా తొలగించుకొని దేవుని ఆశీర్వాదములు పొందాలి. హృదయశుద్ధి గలవాడు పది పట్టణములు వశపరచుకొన్న పరాక్రమశాలివలె ఉంటాడు. నీవు బ్రతుకు దినములన్నిటను ఏ మనుష్యుడు నీ యెదుట నిలువలేడని యెహోషువకు దేవుడు వాగ్దానము చేశాడు. హృదయశుద్ధి గలవారికి దేవుడు ఎల్లప్పుడు తోడుగా ఉండి వారి ప్రార్థనలన్నీ సఫలపరుస్తాడు. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలముగలిగి యుంటుంది. నిన్ను నశింపజేసే చెడు ఆలోచనలు చెరపట్టి బంధించాలి. ఇంట్లో చిన్న ఎలుక ఉంటేనే వెదకి పట్టుకొని చంపివేస్తాము. ఎందుకంటే అది ఇంట్లో వస్తువులన్నిటిని పాడుచేస్తుంది. అలాగే నీ హృదయమును పాడుచేసే చెడు ఆలోచనలు తొలగించుకోవాలి.

**'మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవై యున్నవి.మేము వితర్కములను, దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడి యున్నాము.'**

– 2కొరింథీ. 10:4-6

దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించే ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లుగా చెరపట్టి, సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేస్తామని అపో.పౌలు అంటున్నాడు. నీ ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి. నీకు ఒక పాపపు ఆలోచన రాగానే వాక్యమనే ఆత్మఖడ్గంతో దానిని ఛేదించాలి. రక్షణయనే శిరస్త్రాణం, నీతియనే మైమరవు, విశ్వాసమనే డాలు, సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అనే జోడు, వాక్యమనే ఆత్మ ఖడ్గమును ధరించుకొని సాతానుడిని ఎదిరించాలి.

దేవుడు ఆలోచనకర్త, ఆయన నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పి నిన్ను నడిపిస్తాడు. ఒకవేళ చెడు ఆలోచనలు నీకు వచ్చిన వెంటనే యేసు నామములో బంధించి విడుదల పొందాలి. వాటిని జయించాలి.

**'మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి'.** – ఫిలిప్పీ 4:8

నీ హృదయమంతా చెత్తతో నింపుకొనవద్దు. సత్యమైనవి, మాన్యమైనవి, పవిత్రమైన విషయములతో నీ హృదయం నిండియుండాలి. దేవుని గూర్చిన తలంపులు, ఆయన కార్యములు, పరిశుద్ధ దేవుని వాక్యముతో నీ హృదయం నింపుకోవాలి. చెత్తకు ధాన్యముతో పనిలేదు. చెత్తను వేరుచేసి ధాన్యమునే కొట్లలో నింపుకుంటారు. అలాగే మంచి ఆలోచనలతో నీ హృదయం నిండియుండాలి. చెడు ఆలోచనలు తొలగించుకోవాలి.

**'ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును.'** – ఫిలిప్పీ 4:6,7

ప్రతి విషయంలో ప్రార్థన విజ్ఞాపనలచేత కృతజ్ఞతా పూర్వకముగా మన విన్నపములు దేవునికి తెలియజేస్తే అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మన హృదయములకు, తలంపులకు, ఆలోచనలకు కావలియుండి రక్షిస్తుంది. మనము ప్రార్థించే వ్యక్తులుగా ఉన్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయం చేస్తాడు. నీ హృదయమునకు తలంపులకు కావలియుండి ఏది మంచో, ఏది చెడో, ఏది అవసరమో, ఏది అనవసరమో నీకు తెలియజేస్తు నిన్ను నడిపిస్తాడు.

**'మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.'**

– రోమా 13:14

శరీరేచ్ఛలను నెరవేర్చుకోవాలంటే ఆలోచన రాగానే వెంటనే యేసు నామములో దానిని జయించాలి. విశ్వాసులు, ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొన్నవారు. గనుక అన్నిటి మీద అత్యధిక విజయము పొందాలి. మన దేవుడు జయశాలి. ఆయన లోకమును జయించాడు. మనము దుష్టుని చేతిలో ఓడిపోయి పతనమైపోతే దేవుని నామమునకు మహిమ కలుగదు. ఏ విషయములోనైనా, ఏ కార్యమైనా యేసుక్రీస్తునందు జయము నిశ్చయము, దేవుడు నీ కోరికను సిద్ధింపజేసి నీ ఆలోచనలు యావత్తు సఫలపరుస్తాడు. అందుకే నీ గురించి, కుటుంబము గురించి, నీ పిల్లల గురించి ఎప్పుడూ శ్రేష్టమైన ఆలోచనలే కలిగియుండాలి. దేవుని సేవించాలి. పరిశుద్ధాత్మచేత నింపబడి దేవుని వాక్యమందించాలనే కోరిక ఉన్నా ఆయన తప్పక సఫలపరుస్తాడు. దేవుని చిత్తానుసారమైన ప్రతి ఆలోచనను ఆయన నెరవేరుస్తాడు. దురాలోచనలు, పాపపు యోచనలు నీ హృదయంలో ఉంటే తొలగించుకోవాలి. పరిశుద్ధాత్మ బలము పొందుకొని పాపమును జయించాలి. పరిశుద్ధాతమ శక్తి అంటే అల్లరి చేయడము కాదు. దేవుడు అల్లరికి కర్తకాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే సమస్తమును జయించాలి, ప్రభువు కొరకు ఎలాంటి త్యాగము చేయుటకైనా సిద్ధముగా ఉండాలి. బాధలు, నిందలు, ఉపద్రవములు, శ్రమలు, కరవు, హింసలు, అవమానములు, దు:ఖము అన్నిటిని సహించగలిగి అన్నిటిలో జయముపొంది ప్రభువు నామమును మహిమపరచాలి. ప్రభువు కొరకు గొప్ప కార్యములు చేయాలి. సాతాను తంత్రములు పడగొట్టాలి. జయశాలురుగా ముందుకు సాగడమే పరిశుద్ధాత్మ శక్తియైయున్నది. చెడు ఆలోచనలు, పాపపు తలంపులకు నీ హృదయంలో చోటివ్వకుండ వాటిని చెరపట్టి క్రీస్తుకు లోబడాలి.

విశాఖలో 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' 69 సంవత్సరాల క్రితం స్థాపించబడింది..
అనేక ఒడుదొడుకుల్ని ఎదుర్కొంది.. మున్ముందుకే సాగింది.. సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు గారి ఆధ్వర్యంలో
విపత్కర పరిస్థితులను ఎదుర్కొని.. ఆశ్చర్యకర సంఘటనల మధ్య నూతన నిర్మాణంగావించుకొంది.. మూడేండ్ల క్రితం ఘనంగా
ప్రారంభించబడింది.. ఈనెల 26వ, తేదీన మూడవ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భాన సంఘాధ్యక్షులు
రెవ.హెరాల్డ్ విలియమ్స్, రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు గార్కి మరియు సంఘ పెద్దలకు, సంఘస్తులకు అందరికీ
మా హృదయపూర్వక అభినందనలు - **ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ నాయకులు, సంఘ పెద్దలు మరియు విశ్వాసులు.**

రండి! పాల్గొనండి!! ప్రార్థించండి!!!

**2017 69సం॥ల వేడుకతోబాటు 24,25 తేదీల్లో జరిగే ఉజ్జీవ సభలకు మరియు నవంబర్ 26వ, తేదీన జరిగే నూతన నిర్మాణ 3వ, వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ సంఘ పెద్దలకు, క్రైస్తవ నాయకులకు, విశ్వాసులకు అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం!**

# ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్

## కంచరపాలెం, విశాఖపట్నం.

***సంఘ చరిత్ర టూకీగా...!*** విశాఖలో 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' దశాబ్దాల చరిత్ర కలిగుంది. అందెన్నో ఒడిదొడుకులు.. వ్యయ ప్రయాసలు. సువార్తలతో అహర్నిశలు శ్రమించే నైజం ఆ సంఘానిది. తద్వారా విశ్వాసులకు లభిస్తుంది దైవకృప. ఆశీర్వాదాల మీది ఆశీర్వాదాలతో అనేకులను ప్రభువునందు బలపర్చే బోధలతో సాగిన ప్రయాణంలో 2014లో ఆశ్చర్యకర రీతిన సంఘ నిర్మాణం జరిగింది.. ప్రారంభానికి నోచుకుంది. నేడు ఆ యా సంగతులను మరోసారి వార్షికోత్సవం జరుపుకుంటూ ఈ తరం వారికి తెలిపేందుకు ఆయత్తపడుతోంది.. తరాలకు తెలుపుతూనే ఉంటుందన్న విశ్వాసుల సాక్ష్యాన్ని కలిగుందీ సంఘం. సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు తదితర పెద్దల దృఢ సంకల్పం, కృషి, పట్టుదలలకు తోడైంది సంఘ విశ్వాసుల ప్రార్థన. ఇన్ని సాక్ష్యాల మధ్య దశాబ్దాల చరిత్రలో మరో సంవత్సరాన్ని కలిపేసుకుని ఈ నెల 26వ, తేదీతో మరో నూతన వత్సరంలోకి ఉజ్జీవ కూటములు జరుపుతూ అడుగిడబోతోంది ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్. దానికి అందరూ ఆహ్వానితులే అంటూ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నారు సంఘ సెక్రటరి రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు తదితర పెద్దలు మరియు సభ్యులు.



Estd.1948 26-11-2014 తేదీన ప్రారంభించబడిన నూతన నిర్మాణం



**Rev.Dr.B.SAMUEL**
(SAM DAVID) Pastor



**Sri G.HERALD WILLIAM**
President



**Rev.M.P.SOLOMON RAJ**
Secretary



**Sri Ch.ANANDA RAO**
Treasurer



**Rev.D.PRABHUDAS**
Vice - President



**Sri Ch.PERUMALLA RAJU**
Joint Secretary



**Sri D.KIRAN KUMAR**
Joint Treasurer



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.